క్లుప్తంగా

మహిళలూ.. దీర్ఘకాలిక వ్యాధులపై అప్రమత్తం

మైలవరం: దీర్ఘకాలిక వ్యాధులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ కంప్లైయింట్స్ కమిటీ(ఐసీసీ), సహేలీ గరల్స్ క్లబ్ ఆధ్వర్యాన గురువారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థినులకు ప్రొటెక్టింగ్ టుమారో, విమెన్స్ హెల్త్ అండ్ చైల్డ్ అబ్యూజ్ ప్రొటెక్షన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రియదర్శిని మాట్లాడుతూ కౌమార దశలో వచ్చే క్రమరహిత రుతు సమస్యలు, వాటితో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులు, అండాశయ క్యాన్సర్‌ను వివరించారు. ఐసీసీ ప్రిసైడింగ్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, ఐసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ పార్వతి మాట్లాడుతూ యుక్త వయస్సులో వచ్చే మార్పులు, మానసిక సమస్యలు పెరగడంతో ఆత్మవిశ్వాసం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో జి.తబిత, బి. ఉదయలక్ష్మి కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. గరల్స్ క్లబ్ కో ఆర్డినేటర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి



మైలవరం: ఓటుతో ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని మైలవరం డెప్యూటీ తహసీల్దార్ ఎం. శ్రీహరి తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఓటుపై అవగాహన సదస్సు జరిగింది. శ్రీహరి మాట్లాడుతూ ఓటు.. ప్రతి ఒక్కరి జన్మ హక్కని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ సహాయ అధికారి ఎస్.ఉమామహేశ్వరరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నూజివీడు: పద్దెనిమిదేళ్ల వయస్సు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. పట్టణంలోని ట్రిపుల్‌ఐటీలో ఓటుహక్కుపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏవో ప్రదీప్, డీన్ వెల్ఫేర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి 'జగనన్నకు చెబుదాం' వాయిదా

తిరువూరు: తిరువూరులో శుక్రవారం జరగాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం వాయిదా వేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఢిల్లీరావు ఆధ్వర్యాన తిరువూరు మండల పరిషత్ కార్యాలయంలో జరగాల్సిన కార్యక్రమాన్ని మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ తెలియజేస్తామని పేర్కొన్నారు.

తాత్కాలిక రహదారి పునరుద్ధరణ

ముసునూరు: ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు, వరదల ఉధృతికి పూర్తిగా పాడై, తూరల మధ్య గండ్లు పడి తెగిపోయిన, బలివే వద్ద తమ్మిలేరుపై తాత్కాలిక రహదారిని గ్రావెల్‌తో పూడ్చే పనిని సర్పంచ్ రావు ప్రవీణసుధాకర్ చేపట్టారు. తమ్మిలేరు మీదుగా అవిభక్త కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలోని ముసునూరు-పెదవేగి మండలాల ప్రయాణికులు, వాహనాలు వెళ్లడానికి వీలుగా గురువారం గుంతలు, గండ్లను పూడ్పించి, పెద్ద పెద్ద తూరలు వేయించి, గ్రావెల్‌తో రహదారిని పునరుద్ధరించారు. రహదారిని పునర్నిర్మించిన సర్పంచ్ దంపతులను అభినందించారు.

మొక్కజొన్న రైతులు కంపెనీలతో ఒప్పందం చేసుకోవాలి

నూజివీడు: విత్తన మొక్కజొన్న సాగుచేసే రైతులు సంబంధిత కంపెనీతో లిఖితపూర్వకంగా ఒప్పందం చేసుకున్న తరువాతే సాగు చేయాలని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం విత్తన మొక్కజొన్న ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏడీఏ విద్యాసాగర్, ఏవోలు ఆలూరు చాముండేశ్వరి, మధుమోహన్, శివశంకర్, చెన్నారావు, రైతు సంఘం ప్రతినిధి నిమ్మగడ్డ నరసింహ తదితరులుపాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే..



గుళ్లపూడిలో సంక్షేమ పథకాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



మొర్సుమల్లిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఎమ్మెల్యే రక్షణనిధి

గుళ్ళపూడి(గంపలగూడెం): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం గుళ్లపూడిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకుపోదాం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద అభివృద్ధి సంక్షేమ పథకాల డిస్పే బోర్డును ఆయన ఆవిష్కరించారు. కూడలిలో పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కోట శామ్యూల్, సొసైటీ అధ్యక్షుడు పోట్రు శశాంక్, సర్పంచ్ పోట్రు వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అద్దంకి విశ్వనాథం, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొర్సుమల్లి(మైలవరం): సీఎం జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి తెలిపారు. మైలవరం మండలం మొర్సుమల్లి గ్రామంలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ మాడపాటి రమాదేవి అధ్యక్షతన గురువారం పండుగ వాతావరణంలో జరిగింది. వైఎస్సార్ సీపీ గ్రామ నాయకుడు మాడపాటి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు జి.వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యులు ఎస్. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించి, గ్రామాభివృద్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు.

మునుకుళ్ళ(తిరువూరురూరల్): సంక్షేమ పథకాలను వినియోగించుకుని వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని తిరువూరు మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దల భారతి కోరారు. గురువారం మండలంలోని మునుకుళ్ల సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం గ్రామాల్లో ఆర్బీకేలను ఏర్పాటు చేసిందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు గోపిరెడ్డి, నారాయణరావు, సర్పంచి కుమారి, ఎంపీటీసీ వెంకటకృష్ణ, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: మండలంలోని నరసింహరావుపాలెం గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సచివాయ పరిధిలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, మండల సచివాలయాల కన్వీనర్ పుచ్చకాయల సుబ్బారెడ్డి, ఎంపీ డీవో దుర్గా ప్రసాద్, ఈవోపీఆర్‌డీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: జగనన్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని పేదలకు శ్రీరామ రక్ష అని జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, ఎంపీపీ కొండా దుర్గాభవాని అన్నారు. ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా గురువారం కొర్లగుంట గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ ఎస్.సత్యనారాయణ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును సొసైటీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత ఆర్.సుబ్బారావు స్థానిక నేతలతో కలసి ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంజి జ్యోత్స్న, సచివాలయ కన్వీనర్లు, పార్టీ సీనియర్ నేత వెంకట్రావు, ఈఓపీఆర్డీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: చొప్పరమెట్ల సచివాలయంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.27 కోట్లతో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, వైస్ ఎంపీపీ గెద్దం సాంబశివరావు, కల్లూటూరు సర్పంచ్ రాఘవరపు సురేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజన కుమారి తదితరులు పాల్గొన్నారు.

తెల్లదేవరపల్లి(విస్సన్నపేట): మండలంలోని తెల్లదేవరపల్లి సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం,ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అభివృద్ధి, పథకాల డిస్‌ప్లే బోర్డును వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, సచివాలయాల మండల కన్వీనర్ అనుమోలు శివ బాజీ, సొసైటీ అధ్యక్షుడు గంటల నాగాచారి, ఎంపీటీసీ సభ్యురాలు చాట్ల మణి పాల్గొన్నారు.

జి.కొండూరు: వెల్లటూరు గ్రామ సచివాలయం-1 పరిధిలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన నాయకులు, గ్రామంలో పంపిణీ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. అనంతరం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే అంశంపై నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నరసింహరావుపాలెంలో..



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్



చొప్పరమెట్ల సచివాలయం పరిధిలో..



తెల్లదేవరపల్లి సచివాలయంలో..



నూజివీడు 10వ వార్డు సచివాలయం వద్ద ..

నూజివీడు: రాష్ట్రంలో సంక్షేమ పాలన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము అన్నారు. పట్టణంలోని 10వ వార్డు సచివాలయం పరిధిలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

దీనిలో భాగంగా పదో సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లలో పథకాలతో ప్రజలకు కలిగిన లబ్ధిని తెలిపే బోర్డును ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ పిల్లా చరణ్, కౌన్సిలర్ కొప్పుల ప్రదీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు చేబత్తిన మున్నా, కర్రి విజయలక్ష్మి, సురేష్, జోజి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వాలీబాల్, క్రికెట్ కిట్ల పంపిణీ

నూజివీడు: తపన ఫౌండేషన్ ఆధ్వర్యాన మండలంలోని పల్లెర్లమూడి శివారు శోభనాపురం, పోలసానపల్లి, ఓగిరాల తండా శివారు హరిచంద్రపురం తండా, వెంకటాయపాలెం, పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లలో క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ జీఆర్‌కే రంగారావు చేతుల మీదుగా అందజేశారు. ఫౌండేషన్‌ను బీజేపీ జనరల్ సెక్రటరీ గారపాటి సీతారామంజనేయచౌదరి నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొవ్వలి బాబూరావు, సత్యనారాయణ, ఫౌండేషన్ ప్రతినిధులు ప్రసాద్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: సగ్గూరు, కృష్ణవరం, ఎస్‌పి పేట, మల్లిబోయినపల్లి, వడ్లమాను గ్రామాల్లోని యువకులకు రంగారావు క్రీడా సామగ్రి అందజేశారు.

చౌటపల్లిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

చౌటపల్లి(తిరువూరురూరల్): చౌటపల్లిలో కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న పెన్షన్లు, పక్కా ఇళ్లు, సంక్షేమ పథకాల వివరాలను సర్పంచి యరమల రాజేశ్వరి, బీజేపీ నేతలు పెనుగొండ రామచంద్రరావు, పోలే శాంతి, అబ్రహం తదితరులు వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈవోపీఆర్‌డీ వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

6న దుకాణాల అద్దె హక్కునకు బహిరంగ వేలం

విస్సన్నపేట: మడంలోని పుట్రేలలో ఉన్న మారెమ్మ అమ్మవారి దేవస్థానానికి చెందిన షాపు నెంబర్ 4,5,6,7,8,9 లో పూజాద్రవ్యాలు మొదలైన వ్యాపారాలు చేసుకొనే అద్దె హక్కునకు డిసెంబర్ 6వ తేదీ ఉదయం 9 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తారని ఆలయ చైర్మన్ కోటగిరి వెంకట సత్య శేష సునీల్‌కుమార్, ఆలయ ఈఓ యడ్లపల్లి సీతారామయ్య గురువారం తెలిపారు. దేవస్థానంలో కొబ్బరిచెక్కలు, వస్త్రాలు, పోగు చేసుకొనే లైసెన్స్ హక్కునకు, తలనీలాలు పోగు చేసుకొనే హక్కునకు ఆ రోజు ఉదయం 9.30 నుంచి టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహిస్తారన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు తీర్మానం

తిరువూరు: పట్టణంలో సమగ్ర మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి తెలిపారు. నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీ నిర్మాణానికి సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టును రూపొందించాలని అధికారుల్ని ఆదేశిస్తూ తీర్మానించారు. పాతతిరువూరు బీసీ బాలుర వసతిగృహం వద్ద కల్వర్టు నిర్మాణానికి రూ.3.50 లక్షలు కేటాయించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరైన నిధులతో వార్డుల్లో సీసీ రహదారులు, కల్వర్టులు, మంచినీటి బోర్ల నిర్మాణ పనులు చేయాలనే సమావేశంలో నిర్ణయించారు. ఉద్యానవనంలో ఔట్‌డోర్ ఫిట్‌నెస్ పరికరాలను ఏర్పాటు చేయడానికి రూ.6.65 లక్షలు మంజూరు చేస్తూ తీర్మానించారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, కోతులు, కుక్కల బెడద నివారించాలని కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, సురేంద్ర, షేక్ హుస్సేన్ తదితరులు విజ్ఞప్తి చేశారు. వైస్ చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శ్రీరామాయణం పుస్తకావిష్కరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): రామాయణం భారతీయ వాఙ్మయంలో ఆదికావ్యాన్ని దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహర్షి ఆదికవిగా సుప్రసిద్ధమని శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో చిత్రకారుడిగా పని చేస్తున్న రచయిత ఉప్పరాపల్లి వేణుగోపాలరావు రచించిన 'శ్రీరామాయణం' (బాలల బొమ్మల కథ) పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో జరిగింది. ఏపీ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, గొర్తి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

చక్కని చిత్రాలతో రచన

ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ మాట్లాడుతూ.. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా పేరుతో యానిమేషన్ చిత్రాన్ని భారతదేశం, జపాన్ కలిసి 1992వ సంవత్సరంలో నిర్మించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు తుపాకుల సోమాచారి, ఏపీ విశ్వబ్రాహ్మణ మహిళా సేవా సంఘం అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి, ట్రస్ట్ చైర్‌పర్సన్ లతా చక్రవర్తి, విజయవాడ ఆర్ట్ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కో కన్వీనర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు అభివృద్ధికి కృషి

- రూ.16కోట్లు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు
- మున్సిపల్ కౌన్సిల్ హాల్, చెత్త తరలింపు ట్రాక్టర్లు ప్రారంభం



మునిసిపాలిటీ కౌన్సిల్ సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాష్ట్రంలో ఏ పట్టణానికి ఇవ్వని విధంగా నూజివీడుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అభివృద్ధి పనుల కోసం రూ.16 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చెప్పారు. రూ.70 లక్షల అంచనాతో నిర్మించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రతాప్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నూజివీడుపై సీఎం వరాలు జల్లు కురిపించారన్నారు. దీన్ని బట్టి సీఎం జగన్‌మోహన్ రెడ్డికి నూజివీడుపై ఎంత ఆసక్తి ఉందో అర్థమవుతోందన్నారు. అధికార పక్ష, ప్రతిపక్ష కౌన్సిలర్లు కలిసికట్టుగా పట్టణాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి వార్డు సచివాలయానికి సీఎం వైఎస్ జగన్ కోటి రూపాయలు మంజూరు చేయడంతో ఆ నిధులతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతోందని, మరోవైపు అభివృద్ధిపై దృష్టి సారించి అనేక ప్రాజెక్టులను చేపడుతోందన్నారు.

చెత్త తరలింపు ట్రాక్టర్లు ప్రారంభం

పట్టణంలో చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించడానికి రూ.27 లక్షల అంచనాతో మున్సిపాలిటీ కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్లను ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణిదుర్గ, వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, డీఈ దాస్యం లక్ష్మీనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మైలవరం శివాలయంలో శాంతి కల్యాణం

మైలవరం: స్థానిక శ్రీభ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక మాసం సందర్భంగా గురువారం శాంతి కల్యాణం ఘనంగా జరిగింది. ద్వారకా తిరుమల దేవస్థానాల చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆధ్వర్యాన జరిగిన శాంతి కల్యాణ మహోత్సవంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ద్వారకా తిరుమల దేవస్థానానికి చెందిన 30మంది శ్రీవారి సేవకులతో దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త ఎస్వీ నివృతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ జరిగింది. స్వామి వారికి పుష్పాభిషేకం, 11న జలాభిషేకం జరగనున్నట్లు ధర్మకర్త సుధాకరరావు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు



మొర్సుమల్లి(మైలవరం)/తిరువూరు: తెలంగాణ ఎన్నికలు పురస్కరించుకుని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బోర్డర్లలోని చెక్‌పోస్టుల వద్ద గురువారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మైలవరం ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికలు పురస్కరించుకుని అవాంఛనీయ సంఘటనలు, మనుషుల రవాణా, నగదు తదితరాలు రవాణా జరగకుండా రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. అనుమానితులను 30మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మైలవరం, తిరువూరు ప్రాంతాల సరిహద్దుల్లో ఐదు చెక్‌పోస్టులు ఉన్నాయని, ఆ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేస్తామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

మునుకుళ్ళ(తిరువూరు): వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో మునుకుళ్లో గురువారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, బీజేపీ నాయకులు పోలే శాంతి, వెంకటేశ్వరరెడ్డి, తుర్లపాటి వెంకటేశ్వరరావు గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్, స్టౌ పంపిణీ చేశారు.